


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY





సంపుటి 11 | సంచిక 16 | కర్నూలు | శనివారం ఫిబ్రవరి 21 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

**కంప్యూటింగ్ పరికరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన**
**డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి**
**స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు**
**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**
**పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపి ప్రభుత్వం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(శ్రీచక్ర) : అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యా నించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప



భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పు కొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా




ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ - క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

## తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

**చర్చ జరిగితేనే నిజాలు తెలుస్తాయన్న విపక్షనేత బొత్స**



అమరావతి,ఫిబ్రవరి20 :(శ్రీచక్ర) మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాబు ప్రభుత్వం పెట్టిన డొల్ల బడ్జెట్‌పై చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

## లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుర్మార్గాలు

**నెయ్యిలో జంతువుల కొవ్వు కలసిందని దుష్ప్రచారం**
**మండలిలో చర్చకు ఎందుకు వెనక్కి పోయారు**
**చంద్రబాబు లాగా షూస్ వేసుకుని ఫోటోలు పట్టుకోలే**
**కూటమి నేతల తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స**

అమరావతి,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :చంద్రబాబు దేవదేవుడి ప్రసాదంపై నిందారోపణలు చేశారని.. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారానికి దిగారని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన శాసన మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. తన స్వలాభం కోసం తమ సంస్థలకు నెయ్యి టెండర్లు ఇప్పించుకోవడం కోసం అసత్యాలు చెప్పారన్నారు.సీబీఐ ఇచ్చిన రిపోర్టులో చాలా విషయాలు బయటికి వచ్చాయని.. హెరిటేజ్‌తో ఒప్పందం చేసుకున్న ఇందాపూర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేసింది. 2015-19 మధ్య కల్తీ నెయ్యిని సరఫరా చేసినందుకు ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపారు. అవే ట్యాంకర్లను దాచి మళ్లీ వినియోగించారు. గోవిందా కూటమి నేతలకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని కోరాం. సభలో చర్చించమని కోరామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సభలో టీడీపీ మంత్రులు అవాకులు, చవాకులు మాట్లాడారు. టీడీపీ నేతలకు కావాల్సింది స్వామివారి ఔన్నత్యం పెంచడం కాదు. కూటమి నేతలకు కావాల్సింది రాజకీయం. మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా చర్చకు రండి. చెప్పులు, బూట్లు వేసుకుని మేం దేవుడి ఫోటోలను పట్టుకుని ఉన్నట్లు నిరూపించండి. కెమెరాలు ఉన్నాయిగా మీకు వీలైతే ఆధారాలు చూపించండి. టీడీపీ నేతల వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. సభలో మేం ప్రదర్శించిన పేపర్లను నేనే స్వయంగా కలెక్ట్ చేసి టేబుల్ మీద పెట్టా. చంద్రబాబు లాగా మేం వేంకటేశ్వరస్వామి ఫోటోలను బూట్లు వేసుకుని పట్టుకోలేదు. వాళ్లలాగా మాది నీచబుద్ధి కాదు. దేవుడిని అవమానించారని ఊగిపోయిన జనసేన, బీజేపీ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? చంద్రబాబు బూట్లు వేసుకుని దేవుడి ఫోటోను పట్టుకున్నది మీకు కనిపించడం లేదా?. మేం దేవుడి ఫోటోలను సభలో చెప్పులతో పట్టుకున్నట్లు నిరూపించండి. దేవుడి ఫోటోలను చించి, విసిరేశారని మాట్లాడుతున్నారు. మేం ఫోటోలను చించినట్లు రుజువు చేయండి. దేవుడిని రాజకీయాల్లోకి లాగింది చంద్రబాబు, పవన్, కూటమి నేతలు. దేనికి సభలో మంత్రులు ఊగిపోతున్నారని మండిపడ్డారు.

## మండలిలలో దేవుడి ఫోటోల ప్రదర్శన

**వైకాపా తీరుపై అధికార కూటమి ఆగ్రహం**
**ఛైర్మన్ పోడియం వద్ద వైసిపి సభ్యుల నిరసన**
**వరుస వాయిదాల తరవాత మండలి సోమవారానికి వాయిదా**



అమరావతి,ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) : దేవుడి అంశం శాసనమండలిని కుదిపేసింది. శ్రీ వేంకటేశ్వరస్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు సభలో నిరసనకు దిగడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఈ క్రమంలో సభ వాయిదా పడగా.. కాసేపటికి తిరిగి మొదలైంది. అయితే వైసీపీ క్షమాపణలు చెప్పాలని టీడీపీ డిమాండ్ చేయగా... తాము దేవుడిని అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో మరోమారు వాయిదా పడింది. శుక్రవారం ఉదయం వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మాలను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిరస్కరించడంతో.. ఆ పార్టీ ఎమ్మెల్సీలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నిరసన చేపట్టారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో ఆందోళనకు దిగారు. వైసీపీ తీరును మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుబట్టారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. తిరిగి కొద్దిసేపటికి సభ మొదలైనా.. మరోమారు కూటమి సభ్యులు ఆందోళనకు దిగారు.

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

**నది కాలుష్యం కాకుండా కాపాడుతాం**
**అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**




అమరావతి,ఫిబ్రవరి20(శ్రీచక్ర) : ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

**పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి**



అమరావతి,ఫిబ్రవరి20(శ్రీచక్ర) : అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.



# సంపాదకీయం

## ప్రజలను సోమరులుగా చేస్తున్నారా ?

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాలను తలంటిది. సంక్షేమం పేరుతో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను సోమరులుగా చేస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజలు పనిచేయడానికి ఇష్టపడని కల్చర్ పెరిగిపోతుందని, ఇది మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ క్రమంలో పంచుకుంటూ పోతే అభివృద్ధికి ఏమీ మిగలదని మండిపడింది. తమిళనాడు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుందని వ్యాఖ్యానించింది.రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే 'ఉచితాల'పై సుప్రీంకోర్టు గురువారం ఉదయం తీవ్ర విమర్శలు చేసింది. ఉచిత ఆహారం, విద్యుత్తును అందించడం కొనసాగిస్తే వాస్తవ అభివృద్ధికి ఎలా నిధులు సమకూర్చుకుంటారో చెప్పాలని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. త్వరలోనే ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు డీఎంకే ప్రభుత్వం ఆమోదించింది. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సబ్సిడీల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రాలు.. అభివృద్ధికి నిధులు కేటాయించకపోడంపై సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది.ముఖ్యంగా ఆర్థిక స్థోమత ఉన్నవారికి విచక్షణారహితంగా ఉచిత పథకాలను అందజేయడం వల్ల పని చేయకుండానే ప్రతిఫలం లభించే సంస్కృతి ఏర్పడిందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఈ పథకాన్ని చివరి నిమిషంలో ఎందుకు ప్రకటించారో వివరించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. భారతదేశ రాజకీయాల్లో ఉచిత పథకాలు ఓ బలమైన ఆయుధంగా మారాయి. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు, అమలు చేసే పథకాలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం వద్ద తీవ్ర చర్చకు దారితీశాయి. తాజాగా తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకంపై సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అసహనం, దేశ ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న ఆందోళనను ప్రతిబింబిస్తోంది.తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్తును అందించాలని నిర్ణయించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలిలతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, రెవెన్యూ లోటును పట్టించుకోకుండా ఇటువంటి నిర్ణయాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం కాదని, కానీ 'అర్హత' లేని వారికి కూడా ఉచితాలు పంచడం సరికాదని స్పష్టం చేసింది. నిజంగా పేదరికంలో ఉండి, కరెంట్ బిల్లులు కట్టలేని వారికి సహాయం చేయడం సంక్షేమం అవుతుంది. కానీ, సంపన్నులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడుతుందని కోర్టు అభిప్రాయపడింది."మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నాం?" అన్న ధర్మాసనం ప్రశ్న ఇక్కడ కీలకం. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడి పెట్టాలి. కానీ, బడ్జెట్‌లో మెజారిటీ వాటా ఉచిత పథకాలకే ఖర్చు చేస్తే, కొత్త పరిశ్రమల స్థాపనకు లేదా మౌలిక వసతులకు నిధులు ఎక్కడి నుండి వస్తాయని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికల ముందే ఇటువంటి పథకాలను ఎందుకు ప్రకటిస్తారని కోర్టు ప్రశ్నించడం ద్వారా, రాజకీయ పార్టీలు అధికారం కోసం దేశ ఆర్థిక వ్యవస్థను పణంగా పెడుతున్నాయని పరోక్షంగా హెచ్చరించింది. ఓట్ల వేటలో భాగంగా ఇచ్చే ఈ అశాస్త్రీయ హామీలు చివరకు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. చాలా రాష్ట్రాలు ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్నాయి. సొంత ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నా, రాజకీయ ప్రయోజనాల కోసం ఉచితాల పంపిణీని ఆపడం లేదు. ఇది దీర్ఘకాలంలో దేశ జిడిపి వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారుఉచితంగా వస్తువులను పంపిణీ చేయడం కంటే, ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కొనుగోలు శక్తిని పెంచడంపై దృష్టి సారించాలని కోర్టు సూచించింది. ఈ అంశం కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్త ప్రభావం చూపుతున్నందున, కేంద్ర ప్రభుత్వానికి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. అయితే, అది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణతో కూడి ఉండాలి. ఉచిత పథకాలు తక్షణ ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, అవి దేశ నిర్మాణానికి పునాదులు కావు. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరిక లాంటివి. ఉచితాల సంస్కృతి నుండి బయటపడి, సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఈ తీర్పు స్పష్టం చేస్తోందిప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించింది.దేశంలో ఎలాంటి సంస్కృతిని తీసుకొస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "ఉదయం లేవగానే ఉచిత ఆహారంతో మొదలు పెట్టి. తర్వాత ఫ్రీ సైకిల్, కరెంట్.. ఇప్పుడు మనం నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే దశకు చేరుకుంటున్నాం...ఒక్కసారి ఊహించుకోండి" అని అన్నారు. సంక్షేమ వ్యవస్థలో భాగంగా అల్పదాయ వర్గాల వారికి అందజేయడం సమంజసమే.. కానీ, ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పంపిణీ చేస్తే ఎలా" జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."విద్యను పొందలేని పిల్లలకు అందించడం ప్రభుత్వం విధి... కానీ ఇప్పటికీ సంపన్నులు ఉచితాలను ముందుగా వారి జేబుల్లో నింపుకుంటారు.. రాష్ట్రాలు ఈ విధానపరమైన నిర్ణయాలను పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. అంతేకాదు, కనీసం ఒక్క త్రైమాసిక ఆదాయాన్ని అభివృద్ధికి తప్పనిసరిగా వినియోగించాలని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."కొన్నిసార్లు నిజంగా ఆందోళన చెందుతాం..

# డిజిటల్ విధానంలో ....తొలిసారిగా జనాభా లెక్కల సేకరణ

**అందుకు అనుగుణంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ ... ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేస్తాం... జనాభా లెక్కల సేకరణ-2027 రాష్ట్రస్థాయి సమావేశంలో వెల్లడి..... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**






అమరావతి/భీమవరం: ఫిబ్రవరి 20, (శ్రీ చక్ర).జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు అయిన జిల్లా కలెక్టర్లతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డా.వివిఎల్ఎన్ శర్మ కోరారు. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు, మాస్టర్ ట్రైనర్స్, ఫీల్డు ట్రైనర్ల ఖరారు, జిల్లా సెన్సస్ అధికారులు, చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈసమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది మరియు ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని, కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డా.శర్మ పేర్కొన్నారు. జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి మరియు సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు. అంతేగాక ఖచ్చితమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు. జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు. అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు. జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డా.శర్మతెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమావేశం వివరాలను వెల్లడిస్తూ 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని, డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని తెలిపారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు ఆయన జిల్లా కలెక్టర్ కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు.

# రామచంద్రపురంలో గాంధీజీ విగ్రహానికి సహకార ఉద్యోగులు వినతిపత్రం


**5వ రోజూ సమ్మెలో సహకార ఉద్యోగులు-స్తంభించిన సహకారం సమస్యలు పరిష్కారం కాకపోతే 25 నుంచి ఆమరణ నిరాహారదీక్ష**






రామచంద్రపురం, ఫిబ్రవరి 20( శ్రీచక్ర)సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిస్కారం కొరకు రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (జేఏసీ)పిలుపు మేరకు 5 వ రోజు శుక్రవారం రామచంద్రపురం డీసీసీబీ డివిజనల్ ఆఫీస్ వద్ద డివిజన్ లో గల సహకార సంఘాల ఉద్యోగులు అందరూ పాల్గొని నినాదాలు నినాదాలు చేశారు.డీసీసీబీ బ్యాంకు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం కొరకు చొరవ తీసుకోని కారణంగా "గాంధీ మహాత్మునికి పూలమాల వేసి సమస్యలుతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు తోట వెంకటరామయ్య, రాష్ట్ర యూనియన్ కోశాధికారి పెంకే సత్యనారాయణ,జిల్లా యూనియన్ నాయకులు బి. సుబ్రహ్మణ్యం చౌదరి, వి. రామకృష్ణ, జి. సూర్యనారాయణ చౌదరి, పోలిశెట్టి ఈశ్వరుడు,డి కె వి డి ప్రసాద్ అద్దంకి ధనరాజు,కె వి ఎన్ మాణిక్యాంబ, ఎమ్ బెనర్జీ డివిజన్ లో గల అందరు సీఈఓ లు, అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య మాట్లాడుతూ 2019ఇప్పటి ప్రభుత్వమే ఇచ్చిన జీవో 36 అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నారని ఉద్యోగులు సమస్యలు అన్ని పరిస్కారం చేయని యెడల 25 తారీఖు నుండి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘాలు,పాలక వర్గం వారి సహకారం, రైతులు సహకారం తీసుకొని సమ్మె ఉధృతం చేస్తామని పేర్కొన్నారు..

# పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయండి





జీలుగుమిల్లి ఫిబ్రవరి 20 (శ్రీ చక్ర) జీలుగుమిల్లి మండలంలోనిపదవ తరగతి వందరోజుల ప్రణాళిక పరిశీలన, జి ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాళిక పరిశీలనలో భాగంగా ప్రభుత్వ డైట్ కాలేజీ నుండి విచ్చేసిన మండల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వై.స్వరాజ్య శ్రీనివాస్ జీలుగుమిల్లి మండలంలోని లక్ష్మీపురం ఎంపీపీ స్కూల్ ను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు మడకంవారిగూడెం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి 10వతరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రివ్యూ మీటింగ్ నిర్వహించి తగు సూచనలు చేసి ములగలంపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పదవ తరగతి ఈవినింగ్ క్లాసులను పరిశీలన చేయడం జరిగింది ఎంఈఓ 2 బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పుల్లారావు, పాల్గొన్నారు

# కోలంక సొసైటీ అధ్యక్షులు నరశింహనాయుకు కి సహకార ఉద్యోగులు వినతిపత్రం

**సమ్మె మద్దతిస్తుంది కోసం తాళ్ళరేవు బ్రాంచి సొసైటీ ఉద్యోగులు వినతి**

**మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్తా సొసైటి అధ్యక్షులు**



కాజులూరు,(శ్రీ చక్ర) సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (జేఏసీ) సమ్మె లో భాగంగా 5 వరోజు శుక్రవారం తాళ్ళరేవు బ్రాంచ్ పరిధిలో 6 సొసైటీలకు చెందిన సిబ్బంది కోలంక కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ని కలిసి మద్దత్తు కోరారు. ఈసందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలు తో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. దీనికి మద్దతు ఇవ్వవలనిదిగా విన్నవించుకున్నారు.అలాగే ఈ సమస్యని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకుని వెళ్తానని ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు.

# భూలక్ష్మి దేవి అమ్మవారి తిరుణాల ప్రారంభోత్సవం





జీలుగుమిల్లి ఫిబ్రవరి 20( శ్రీ చక్ర)జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం గ్రామంలో శుక్రవారం భూలక్ష్మి దేవి అమ్మవారి 51 వ వార్షికోత్సవ ఉత్సవాల తిరునాళ్ల ఘనంగా ప్రారంబించారు. ఐదు రోజులు జరిగే ఈ తిరునాళ్ళ ప్రారంభోత్సవానికి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరియు పార్లమెంటరీ ఇంచార్జి జెట్టి గురునాధరావు పాల్గొన్నారు. అనంతరం భూలక్ష్మి దేవి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లం బాలరాజు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ:సంతోషాలతోఉండాలని అమ్మవారిదీవెనలు కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోఆలయకమిటీసభ్యులుమాట్లాడుతూ భూలక్ష్మి దేవి అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాంబాబు .సర్పంచ్ సున్నం ఉషారాణి .కంచర్ల పాండు. ఉపసర్పంచి కేతిరెడ్డి రాఘవరెడ్డి .సొసైటీ డైరెక్టర్ కోనేటి హనుమం తరావు. ఎంపీటీసీ సున్నంసురేష్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వరస్వామి దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవీలత కుటుంబ సభ్యులు.



రామచంద్రపురం, ఫిబ్రవరి 20(శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజిల్లు తున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవీలత కుటుంబ సమేతం గా పాల్గొన్నారు.ఈమేకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ టి.మాధవిలత కుటుంబ సభ్యులుతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామిఆలయానికి చేరుకున్నారు.వీరు కుటుంబ సమేతంగా మాణిక్యంబా అమ్మవారిని ,శ్రీ భీమేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.వీరికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి వేద పండితులుఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఉన్నారు.

## జిల్లా స్థాయి విలువిద్య పోటీలు ప్రారంభం





కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) : జిల్లా స్థాయి విలువిద్య పోటీలను కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో శుక్రవారం ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల నైపుణ్యం, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కులాలను, మతాలను, ప్రాంతాలను ఏకం చేసి దేశ భక్తిని కలిగించే శక్తి ఒక్క క్రీడలకే ఉంటుందన్నారు. విలువిద్య ఎంతో ప్రాచీనమైనదని ఒలంపిక్స్ లో సైతం భారతీయులు పతకాలు సాదించారని గుర్తు చేశారు. ఇలాంటి క్రీడల్లో చిన్నారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. కర్నూలు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పేరు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలువిద్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది: నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






నందికొట్కూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర): గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో బైరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో, వేద పండితులు తెలకపల్లి రఘురామ శర్మ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ చౌదేశ్వరీదేవీ, శ్రీ మశమ్మ, శ్రీ గంగమ్మ అమ్మవార్ల నూతన ఆలయాలు, విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు. గ్రామ దేవతలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన భార్య బైరెడ్డి భారతమ్మ, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన భార్య బైరెడ్డి శ్రీలత, కూతురు బైరెడ్డి అనూషా రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు తదితరులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మా గ్రామం ముచ్చుమర్రి, నా నంద్యాల జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రజలు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని దేశ ప్రజలందరికీ గ్రామ దేవతల ఆశీస్సులు, దీవెనలు ఉండాలనీ ప్రత్యేక పూజలు చేశామన్నారు.

## వైసీపీ జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా సునీల్ రెడ్డి నియామకం

కోట : ఫిబ్రవరి 20 (శ్రీ చక్ర):కోట మండలం కోట ప్రాంతానికి చెందిన వైసీపీ నేత పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరుడు కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి ని వైసీపీ అధిష్టానం నెల్లూరు జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించింది. ఈ మేరకు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ పార్టీ బలోపేతానికి సునీల్ రెడ్డి చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పట్ల ఆయన అనుచరులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతూ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఆయనకి పదవి రావడానికి కృషిచేసిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి కి రుణపడి ఉంటానని, ధన్యవాదములు తెలిపారు.



# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్







కర్నూలు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర): ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకూడదని, అలాంటివి జరిగితే చట్ట ప్రకారం కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు... 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు..×పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండిజిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్ , ఇతర పరికరాలను అందించాలని జాయింట్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక, భద్రత సమాచారం

### అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండండి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి



వరదయ్యపాలెం ఫిబ్రవరి 20(శ్రీ చక్ర) వరదయ్యపాలెం ఎస్.ఐ మల్లికార్జున్ సూచనవరదయ్యపాలెం, ఇటీవల ప్రాంతంలో అనుమానాస్పద కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరదయ్యపాలెం ఎస్.ఐ మల్లికార్జున్ సూచించారు. ముఖ్యంగా రహదారులపై వాహనాలు పార్క్ చేసే స్థానికులు, ప్రయాణంలో అలసటతో రోడ్డు పక్కన ఆగి విశ్రాంతి తీసుకునే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రాత్రి వేళల్లో గుంపులుగా తిరుగుతున్న అనుమానితులు, వాహనాల చుట్టూ తిరుగుతూ పరిశీలిస్తున్న వ్యక్తులు, అనవసరంగా ప్రశ్నలు అడిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని ఎస్.ఐ మల్లికార్జున్ తెలిపారు. పోలీసుల సూచనలు:తెలి యని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు. వాహనాలు పార్క్ చేసే సమయంలో సురక్షితమైన, వెలుతురు ఉన్న ప్రదేశాలను మాత్రమే ఎంచుకోండి. విలువైన వస్తువులు బహిర్గతంగా కనిపించేలా ఉంచవద్దు. అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. ప్రజల సహకారమే నేర నియంత్రణకు ప్రధాన బలం. మీ అప్రమత్తతే మీ రక్షణ, అని ఎస్.ఐ మల్లికార్జున్ స్పష్టం చేశారుసందేహాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి, సమాజ భద్రతకు తోడ్పడాలని ప్రజలను కోరారు. ఫోన్ నంబర్94409 00725జాగ్రత్తగా ఉండండి సురక్షితంగా ఉండండి

### శాసనసభలో స్పీకర్ ఎదుట సత్యవేడు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విన్నపించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం ఫిబ్రవరి 20(శ్రీ చక్ర) సాగునీటి ప్రాజెక్టుల ఆధునికీకరణపై అసంబ్లీ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యేసత్యవేడు నియోజకవర్గం లోని పిచ్చాటూరు ఆరణియార్, కెవిబి పురం కాళంగి ప్రాజెక్టులను ఆధునికీకరణ చేపట్టాలని శుక్రవారం ఏపీ అసెంబ్లీలో తన వాణిని వినిపిస్తున్న అసెంబ్లీ టైగర్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారు

# సీఎం తనయుడుగా కాకుండా టీచర్ తనయుడని చెప్పుకోవడం గర్వంగా ఉంది

### రక్తదాన శిబిరంలో నేదురుమల్లి. రామ్ కుమార్ రెడ్డి వెల్లడి

కోట : ఫిబ్రవరి 20 (శ్రీ చక్ర):మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి. జనార్దన్ రెడ్డి తనయుడుగా కాకుండా ఒక టీచర్ తనయుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందని వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి.రామ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో సంబోధించారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని విద్యానగర్ నేదురుమల్లి సుబ్బరామరెడ్డి కళాభవన్ లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి.జనార్దన్ రెడ్డి 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నేదురుమల్లి జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. అనంతరం నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు,ఎన్ జే ఆర్ అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులును క్షుణ్ణంగా పరిశీలించారు. నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, గూడూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, నెట్ పల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది కలిసి దాతలు నుంచి మొత్తం 682 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. అదేవిధంగా నేదురుమల్లి.రాంకుమార్ రెడ్డి, గౌతమ్ రెడ్డి లు కలిసి రక్తదానం చేశారు. అనంతరం నేదురుమల్లి. రాంకుమార్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేయడం వల్ల మరెంతో మంది కి ఉపయోగపడుతుందన్నారు. అయితే ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. అప్పట్లో చెందోడు,గూడలి ప్రాంతాలుగా ఉన్న ఈ గ్రామాలను విద్యాభ్యాసం పేరుతో విద్యానగర్ గా పేరు మార్చి తీర్చి దిద్దడం నేదురుమల్లి జనార్దన్ రెడ్డికే దక్కిందన్నారు. భవిష్యత్తులో విద్యానగర్ సంస్థలను యూనివర్సిటీ గా చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. కాకపోతే మధ్యలో పలు రకాల ఆటంకాలు ఎదురవ్వడం సహజమని, కానీ ఇలాంటి ఆటంకాలు ఉంటేనే ప్రతి ఒక్కరిలో దృఢ సంకల్పం ఏర్పడుతుందని, తద్వారా పలు రకాల ఉపయోగాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. తమ తండ్రి ఎన్ జే ఆర్ వాకాడు, విద్యానగర్ గ్రామాల్లో ప్రసిద్ధి చెందారని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లోనే ముందుకు వెళతానని, తండ్రిని నమ్ముకున్న ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి సోదరులు నేదురుమల్లి.గౌతమ్ రెడ్డి,కోడూరు మీరా రెడ్డి,కోడూరు కల్పలత, నేదురుమల్లి.హిమకుమార్ రెడ్డి,వైఎస్ఆర్సిపి సీ ఈ సీ సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి,పాపా రెడ్డి.శశిధర్ రెడ్డి,వేమారెడ్డి షనీల్ రెడ్డి, ఎన్బికెఆర్ ఐ ఎస్ టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసులు,వివిధ విభాగాధిపతులు,ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ రామకృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎన్ జే ఆర్ అభిమానులు,ఎన్బి కేర్ అధ్యాపకులు,విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## తిరుపతికి చేరుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ విమానాశ్రయ అభివృద్ధి పనులపై సమీక్ష

రేణిగుంట,ఫిబ్రవరి 20(శ్రీచక్ర) శుక్రవారం తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుమల శ్రీవారి దర్శనం నిమిత్తం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా, జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతి విమానాశ్రయ అభివృద్ధిపై పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సింహ, ఎఎఐ చైర్మన్ విపిన్ కుమార్, తిరుపతి జాయింట్ కలెక్టర్ గోవిందరావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ప్రయాణికుల రాకపోకల గణాంకాలు, వాణిజ్య అనుమతులు, భూ కేటాయింపులు, సి.ఎన్.ఎస్. ప్రాజెక్టులు మరియు ప్రధాన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఇటీవల నిర్మించిన నూతన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్?సాంకేతిక భవనం, విస్తరించిన టెర్మినల్ భవనం సదుపాయాలు, భూమి అంతస్తులో చేపట్టిన ఫ్లోరింగ్ పనులను పరిశీలించారు. అలాగే ప్రణాళిక దశలో ఉన్న పలు సివిల్ పనులు, డీజీసీఏ సూచించిన రన్‌వే స్ట్రిప్ బలోపేతం, సింపుల్ అప్రోచ్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు కోసం అవసరమైన భూహస్తాంతరణ, భూసేకరణ మ్యూటేషన్ పెండింగులు, రన్‌వే 26 మరియు 08 వైపుల ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులు వివరించారు. విమానాశ్రయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా పరిపాలన సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, ఎయిర్‌పోర్ట్ అధికారులు,రేణిగుంట అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివశంకర్ నాయక్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాజులూరు తహశీల్దార్ ఠాగూర్ డైరీ ఆవిష్కరణ



కాజులూరు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర)రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ (జేఎసి)ద్వారా అందజేసిన 2026 వి సంవత్సరం డైరీ తోపాటు కేలండర్ ను కాజులూరు మండల తహసీల్దార్ జి.ఠాగూర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈమేరకు శుక్రవారం తహశీల్దార్ చాంబర్లో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అనిశెట్టి రామకృష్ణ , ఉపాధ్యక్షులు మేడిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈసందర్భంగా కాజులూరు మండల విఆర్వోలు అందరికీ డైరీ , కేలండర్ లను అందజేశారు.ఈకార్యక్రమంలో విఆర్వోలు ఎం ఈశ్వరరావు డి. సుబ్రమణ్యం. ఆర్ .రాయుడు కే.సత్యనారాయణ పల్లిపాలెం విఆర్ఓకే సత్యనారాయణ.లోవ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





మార్కాపురం ఫిబ్రవరి 20 ( శ్రీ చక్ర)మార్కాపురం హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలో హిందూ చైతన్య వేదిక మరియు విశ్వ హిందూ పరిషత్ ఆధ్యర్యంలో శివాజీ శోభాయాత్ర ను బైక్ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. మొదట పూల సుబ్బయ్య కాలనీ ఆర్చి వద్ద నుంచి బైక్ ర్యాలీ శోభాయాత్ర గా ప్రారంభం అయ్యి పట్టణ పుర వీధుల గుండా శోభాయమానంగా జరిగింది. కంభం రోడ్డు లోని కమల హ్యాపీ హోమ్స్ వద్ద యాత్ర ముగిసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి శక్తి చత్రపతి శివాజీ అని ఆయన హిందూ ధర్మ స్థాపన చేయడం ద్వారా నేటికి హిందూత్వం విరాజిల్లుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక ప్రతినిధులు వీరారావు, వెంకట్, సుబ్బారెడ్డి, వాసు , సుబ్బు శ్రీధర, కృష్ణారావు, మేడా ప్రసాద్, లక్ష్మణ్, లావణ్య, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైసిపి. ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.

### ఆర్భాటం తప్పతెలుగుదేశం పార్టీ పట్టణ. అధ్యక్షుడలు పటాన్ ఇబ్రహీం ఖాన్

మార్కాపురం ఫిబ్రవరి 20 ( శ్రీ చక్ర)మార్కాపురం.నిమోసపూరితమైన వాగ్దానాలు చేసి గెలిచింది కూటమి ప్రభుత్వము కాదు గత వైసిపి ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్: గతంలో మోసపూరితమైన వాగ్దానాలు చేసి గెలిచింది వైసీపీ ప్రభుత్వం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంతమంది అయితే పిల్లలు చదువుతున్నారో వారికందరికీ అమ్మ ఒడి డబ్బులు వేస్తానని చెప్పి ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మ ఒడి డబ్బులు వేయడం జరిగినది. ఒకేసారి పెన్షన్లు 3000 రూపాయలు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరానికి ?250 మాత్రమే పెంచి ఇచ్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. వెలుగొండ ప్రాజెక్టుకు ఇంకా సుమారు రెండు వేల కోట్ల రూపాయల పూర్తికాని పనులు ఉన్నప్పటికీ ట్యాంకర్ల ద్వారా నీళ్లను తోడించి జాతికి అంకితం చేసిన ఘనత గత వైసిపి ప్రభుత్వానికే చెందుతుందని ఆయన విమర్శించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటిని కూడా ఒక్కొక్కటిగా అమలు పరుచుతూ మరల రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతూ వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని కొన్ని హామీలను కూడా అమలు పరచడం జరిగినది. కూటమి ప్రభుత్వం లో ఏవైతే ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ కూడా ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు వరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒకరు విమర్శించే స్థాయిలో మా కూటమి ప్రభుత్వం లేదని ఆయన వ్యక్తపరిచారు.



# సోషల్ మీడియాతో జాగ్రత్త అది ఒక సమూహం.రామచంద్రపురంలో పోలీసులు అవగాహన సదస్సు





రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ రామచంద్రపురం , ఫిబ్రవరి 20( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ఆధ్వర్యంలో శుక్రవారం సోషల్ మీడియా పై అవగాహన సదస్సు నిర్వహించారు రామచంద్రపురం పట్టణంలోని స్థానిక లైన్స్ కళ్యాణ మండపంలో సోషల్ మీడియాని వాడుకునే విధానం పై స్థానిక పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించిఆయా కులఉద్యోగవ్యాపారమతసంబంధ గ్రూపులలో సున్నితమైన అంశాలను గుర్తించి ప్రశాంత వాతావరణం భగ్నం కలిగించే అంశాలను ఇతరులతో పంచుకోకూడదని రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ అన్నారు. ఎవరో ఏదో ఒక విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నప్పుడు అది సమాజ హితమా లేదా సమాజంలో గొడవలు సృష్టించేదా? అనే విషయాన్ని ఆయా గ్రూపుల అడ్మిన్లు గుర్తించాలని అన్నారు . గ్రూపులో ఉన్నవారు సమాజంలో అశాంతి సృష్టించేందుకు వారి వ్యక్తిగత అభిప్రాయాల ను ఆయా గ్రూపులు అంటే సమూహాల అభిప్రాయాలుగా విస్తరపరిచే అవకాశం ఉందని తద్వారా సమాజంలో లేనిపోని అపోహలతో కూడిన గొడవలు జరిగి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. మనం పంచుకునే వార్త నిజమైనదా కాదా అనే నిర్ధారణ తర్వాతే ఆయా గ్రూపుల్లో షేర్ చేయాలని అన్నారు.రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు వ్యాపారులు మీడియా మిత్రులు తమ తమ అభిప్రాయాలను లేదా వారికి తెలిసిన వార్తలను వేగంగా పంచేందుకు ఈ సోషల్ మీడియా ఉపయోగపడుతుందని అయితే అదే సమయంలో బాల బాలికలు మత సంబంధ విషయాలు కుల సంబంధ విషయాలు వర్గ సంబంధ విషయాలు ఇతర గ్రూపుల్లో పంచుకునేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించి షేర్ చేయాలన్నారు. ఇదే కార్యక్రమంలో తోలుత రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా వాడకం విధివిధానాలపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా గ్రూపుల అడ్మిన్ ల అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వచ్చినవారందరి ధన్యవాదాలు తెలిపారు .గంగవరం ఎస్సై సోమేంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియాతో ఎంత ప్రయోజనం అంతే ప్రమాదం ఉందని దానిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజన్ పోలీసు వారు సిబ్బంది పాల్గొన్నారు

## ఎవరెస్టు బేస్ క్యాంప్ కి గొల్లపాలెం విద్యార్థిని రూపా సాయి శ్రీ. డిఇఓ రమేష్ అభినందనలు పలువురు సత్కారం ప్రశంసలు





కాజులూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) కాజులూరు మండలం గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పితాని రూపా సాయిశ్రీ ప్రత్యేక అవసరాల కేటగిరిలో దివ్యంగుల విభాగం లో ఎవరెస్టు బేస్ క్యాంప్ శిక్షణకి ఎంపికైయ్యింది . ఈమేరకు శుక్రవారం పాఠశాల హెచ్ ఎం ఎస్ ఎస్ బి.సుశీలా మణి ఒక ప్రకటనలో తెలిపారు.గండికోట నందు 10 రోజులు జరిగిన సెలక్షన్ లో రూపాసాయిశ్రీ ఎంపిక అయిందని పేర్కొన్నారు. దీంతో ఫిబ్రవరి 23 నుండి మార్చి 6 వరకు లడ్డాక్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్టు అధిరోహణకి పంపిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి రూపాసాయిశ్రీ ని ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్ గా వెళ్తున్న ఎం జె ప్రకాష్ రెడ్డి ని మండల విద్యాశాది కారి-1 డేవిడ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, సర్పంచ్ పి ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ,ఉపాధ్యాయులు, పీడీ జి. సునీల్ కుమార్, జి. గంగరాజు, బి.సురేష్, ధన లక్ష్మి, జయ శీల, రామలక్ష్మి రత్న కుమారి తదితరులు సత్కరించి ఈసంధర్భంగా అభినందించారు.డిఈవో అభినందనలు.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపికైన సందర్భంగా రూపాసాయిశ్రీ ని కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి పి. రమేష్,సమగ్ర శిక్ష జిల్లా కో ఆర్డినేటర్ గిరి ప్రసాద్ లు అభినందించి మేమెంటోని అందజేశారు

## పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన జంకె



మార్కాపురం ఫిబ్రవరి 20 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణం విద్యానగర్ లో కానమర్లపూడి పార్వతమ్మ గారి దశ దిన కర్మ లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగడా సానుభూతి తెలుపుతూ.... ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మరియు గోసు మొహిద్దిన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్ఆర్సీఉక్కుపాదం..రాష్ట్రాలకు ఆదేశాలు



మార్కాపురం ఫిబ్రవరి 20 ( శ్రీ చక్రం)మార్కాపురం ఎన్‌హెచ్ఆర్సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశంరెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్ఆర్సీఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టిప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయమని వెల్లడిమార్కాపురం తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది.ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్ఆర్సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది.ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్ఆర్సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది.ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాలఉన్నతాధికారులను ఆదేశించింది.మీా,కంభం వెంకటరమణ రావు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు మార్కాపురం

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ని వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల వైస్ పర్సన్ వెన్న ఇందిరా





మార్కాపురం ఫిబ్రవరి 20 (శ్రీచక్ర)మార్కాపురం విద్యార్థులు కష్ట పడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వి. హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ వెన్నా ఇందిరా అన్నారు. శుక్రవారం దేవరాజుగట్టులోని చైతన్య ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను కూడా సైన్స్ విద్యార్థినని, డాక్టర్ కావాలనే నా కోరిక నెరవేరలేదన్నారు. ఆమె కోరికను తమ కుమార్తె ను డాక్టర్ చేసి తన ఆశను నెరవేర్చుకున్నానని తెలిపారు. అలాగే మీరు కూడా కష్టపడిచదువుకొనితల్లిదండ్రులకు కళాశాలకుమంచిపేరుప్రతిష్టలుతీసుకురావాలన్నారు.దేశ భవిష్యత్ విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శంకర్ బాబు మాట్లాడుతూ మంచి ఆలోచనలతో, ఆచరణతో జీవితంలో అనుకున్నది సాధించాలని విద్యార్థులకు సూచించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయ మాట్లాడుతూ కళాశాల చాలా మంచిది అని, పిల్లలు నాలుగు సంవత్సరములు కష్టపడి నలభై సంవత్సరములు ఆనందంగా జీవించాలని ఉద్బోధించారు. కళాశాల డీన్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో అందుబాటు లో ఉన్న అవకాశాలు ఉపయోగించుకొని ముందుకు సాగాలని తెలియచేశారు. చివరి అంకంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానోఅలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రజిని, రాణి, సిబ్బంది కిరణ్ మై అనిల్, వీహెచ్ఆర్ విద్యాసంస్థల లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు సహకార సంఘం ఉద్యోగుల ధర్నా



మార్కాపురం ఫిబ్రవరి 20 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కేంద్రంలో సహకార సంఘం ఉద్యోగులు తమ న్యాయపరమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలంటూ, స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతాం, పోరాడుతామని, వారు నినాదాలు చేశారు.


## అంగరంగ వైభవంగా జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవం

### ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ హాజరు



మార్కాపురం: ఫిబ్రవరి 20( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలో శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి దేవాలయం వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి జీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రివర్యులు ముందుగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి నివాసానికి వెళ్లి ముచ్చటించారు. అనంతరం "సత్య జ్యువెలర్స్" ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.తదుపరి అమ్మవారి శాలలో వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన రథోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే పాల్గొనగా భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వేకెంట్ ల్యాండ్ పన్నులో 50 శాతం తగ్గింపు



విజయవాడ ఫిబ్రవరి 20, ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శాఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందంటున్నారు.ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు..

# తమ్ముళ్ల ధిక్కార స్వరం

ఏలూరు, ఫిబ్రవరి 20, ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలోనూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు.నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపుతోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.అయితే ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూ లేనట్లుగా విభేదాలు రచ్చకెక్కడం..తొలిసారి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అసలు ఈ పరిస్థితికి కారణమేంటి? రఘురామ ఒంటెద్దు పోకడలకు పోతున్నారా? లేక ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన రఘురామకు టీడీపీ క్యాడర్, లీడర్లతో సరైన సంబంధాలు లేవా? లేక టీడీపీ నేతలకే రఘురామ అంటే గిట్టట్లేదా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఉండి నియోజకవర్గంలో పరిస్థితులపై పార్టీ హైకమాండ్ కూడా ఆరా తీసిందన్న వార్తలు కూడా ఆసక్తికరంగా మారాయి. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ నిత్యం అసమ్మతి రాగం వినిపించిన రఘురామ ఇప్పుడు అదే పరిస్థితిని ఫేస్ చేస్తుండటం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# మారేది లేదంటున్న కొలికపూడి

విజయవాడ, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్) కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు.

# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ



ఒంగోలు, ఫిబ్రవరి 20, ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది.కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు.గత నెలలో కూడా గూడ్సు రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది.నడికుడి - శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు.

# వెల్లుల్లితో పాటు సహజసిద్ధమైన వీటితో హై బీపీకి చెక్!



అధిక రక్తపోటు.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హైబీపీ ఒక సాధారణమైన ఆరోగ్య సమస్యగా అత్యంత ప్రమాదకర స్థాయిలో విస్తరిస్తూ ఉంది. ఏ ఇంట్లో చూసినా బీపీ పేషెంట్ ఒక్కరైనా ఉంటున్న పరిస్థితి ఉంది. బీపీకి చికిత్స తీసుకోకపోతే అది తీవ్రమైన సమస్యగా మారుతుంది .ఈ ఐదు మూలికలు అధిక రక్తపోటును సహజసిద్ధంగా తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. తులసి తులసిలో బీపీని తగ్గించే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఒత్తిడిని తగ్గించడానికి రక్తపోటును నివారించడానికి సహాయపడతాయి. రక్తనాళాలలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి తులసి టీ తాగడం లేదా తులసి ఆకులను నమలడం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ చర్య మన బీపీని తగ్గిస్తుంది. అతనితో రెండో పెళ్లికి సమంత గ్రీన్ సిగ్నల్..జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే.. వెల్లుల్లి వెల్లుల్లి కూడా హైబీపీని తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ని తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి రక్త పోటు స్థాయిలను వెల్లుల్లి నియంత్రిస్తుంది. ఉసిరి ఉసిరిలో మన శరీరానికి, చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఉసిరిలోని విటమిన్ సి గుండె కండరాలను బలోపేతం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త పోటును తగ్గించడంలో ఉసిరి ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క దాల్చిన చెక్కలో రక్తనాళాల పనితీరును మెరుగుపరిచే ఎన్నో సమ్మేళనాలు ఉంటాయి. ఇది సిస్టోలిక్, డయస్టోలిక్ రక్తపోటు రెండింటిని తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది డయాబెటిస్ ఉన్నవారికి కూడా దాల్చిన చెక్క చాలా బాగా పనిచేస్తుంది. అశ్వగంధ అశ్వగంధలో కూడా అధిక రక్తపోటును తగ్గించే గుణాలు ఉన్నాయి. అశ్వగంధ ఒత్తిడిని తగ్గించడానికి దోహదం చేస్తుంది. ఇది శరీరాన్ని మనసును ప్రశాంతంగా ఉంచడంలో రక్తపోటును నార్మల్ కు తీసుకురావడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

# చక్కెర లేకుండా కాఫీ తాగుతున్నారా? ముందు ఇవి తెలుసుకోండి మీకే మంచిది!




కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అధికంగా వినియోగించే పానీయం. ఉదయం లేవగానే కాఫీ తాగితే శక్తిని ఇచ్చే ఆహ్లాదకరమైన అనుభూతి కలుగుతుంది. అయితే, చాలా మంది తమ కాఫీలో ఎక్కువ చక్కెరను కలుపుతూ తాగుతుంటారు. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అయితే, కాఫీని చక్కెర లేకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అధిక బరువు సమస్య తగ్గుతుంది చక్కెర అనేది అధిక కేలరీలతో కూడిన పదార్థం. దానిని అధికంగా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరిగే అవకాశం ఉంటుంది. చక్కెర లేకుండా కాఫీ తాగడం వలన అదనపు కేలరీలు తగ్గిపోతాయి. ప్రత్యేకంగా బరువు తగ్గాలని అనుకునే వారు బ్లాక్ కాఫీ లేదా పాలు తక్కువగా కలిపిన కాఫీ తాగడం మంచిది. చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. చక్కెర లేకుండా కాఫీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వలన ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడి, మధుమేహం వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ' గుండె ఆరోగ్యం మెరుగవుతుంది చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. అధిక చక్కెర వాడకం వల్ల కొవ్వు పేరుకుపోయి రక్తనాళాలు కఠినపడే ప్రమాదం ఉంది. కాఫీని చక్కెర లేకుండా తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది, అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా, అధిక చక్కెర తీసుకోవడం వల్ల క్యాండిడా వంటి బాక్టీరియా పెరిగి, జీర్ణకోశ సమస్యలకు దారి తీస్తుంది. అయితే, చక్కెర లేకుండా కాఫీ తాగితే ఈ సమస్యలు తగ్గుతాయి. మెదడు చురుకుగా మారుతుంది కాఫీ లోని క్యాఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. అయితే, చక్కెర కలిపి తాగితే క్యాఫిన్ ప్రభావం కొంత మేరకు తగ్గిపోతుంది. కాబట్టి, చక్కెర లేకుండా కాఫీ తాగితే మెదడు చురుకుగా మారుతుంది, ఏకాగ్రత పెరుగుతుంది. చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల చర్మంలో మొటిమలు, ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, చక్కెర లేకుండా కాఫీ తాగితే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది అధిక చక్కెర తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగి, మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. దీని వలన గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ, చక్కెర లేకుండా కాఫీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు సరిగ్గా ఉంటాయి. చక్కెర కలిపిన కాఫీ తాగినప్పుడు అసలు కాఫీ రుచి పూర్తిగా అనుభూతి కావడం కష్టమే. కానీ, బ్లాక్ కాఫీ లేదా చక్కెర లేకుండా తీసుకునే కాఫీ ద్వారా అసలు కాఫీ రుచిని ఆస్వాదించవచ్చు.

# మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీసే డెంజర్ అలవాట్లు.. ఇలాగే చేస్తుంటే బకెట్ తన్నేస్తారు జాగ్రత్త!

మెదడు మన శరీరంలోని అత్యంత కీలకమైన అవయవం. మన ఆలోచనలు, భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, నిర్ణయాలు వంటివన్నీ మన మెదడు నియంత్రణలోనే ఉంటాయి. అయితే, కొన్ని దినచర్యలు, అలవాట్లు మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. మెదడు శక్తిని తగ్గించటమే కాకుండా, దీర్ఘకాలికంగా అల్జీమర్స్, డిమెన్షియా వంటి సమస్యలకు దారి తీస్తాయి. చైతన్యంగా కాకుండా అలవాట్ల ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకుని, వాటిని తగ్గించడం మంచిది. నిద్రలేమి: చాలామందికి తగినంత నిద్ర ఉండదు. నిద్రలేమి మెదడు పనితీరును తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్య పరిష్కార నైపుణ్యాలను దెబ్బతీస్తుంది. ప్రతిరోజు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా అవసరం. అంతే కాకుండా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా మెదడుకు హాని కలిగిస్తుంది. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తినడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు మెదడుకు చాలా మంచివి. వ్యాయామం లేకపోవడం: శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ సరిగా జరగదు. ఇది మెదడు కణాల పెరుగుదలను తగ్గిస్తుంది. ప్రతిరోజు కనీసం 30 నిమిషాల వ్యాయామం మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీర్ఘకాలిక ఒత్తిడి మెదడు కణాలను దెబ్బతీస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని తగ్గిస్తుంది. ఆందోళన, నిరాశకు దారితీస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, యోగా, వ్యాయామం వంటివి చేయాలి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. నీరు మెదడు కణాల ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రతిరోజు కనీసం 8 గ్లాసుల నీరు త్రాగాలి. ధూమపానం, మద్యపానం: ధూమపానం, మద్యపానం మెదడు కణాలను నాశనం చేస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని తగ్గించడమే కాకుండా అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయి. ఒంటరిగా ఉండటం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ఉండటం వల్ల మెదడు చురుకుగా ఉంటుంది. ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇది కంటి సమస్యలను కలిగిస్తుంది. అంతేకాకుండా మెదడు పనితీరును కూడా తగ్గిస్తుంది. సామాన్యంగా మనం అలవాటుగా చేసుకున్న కొన్ని విషయాలు మన మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీయవచ్చు. ఇవి తెలుసుకుని, మార్చుకోవడం ద్వారా మెదడును సురక్షితంగా, చురుకుగా ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవితానికి మెదడు ఆరోగ్యం చాలా అవసరం. ఈ అలవాట్లను మార్చుకోవడం ద్వారా మీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మెదడును చురుకుగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




# ప్రోటీన్ లోపం ఉందని తెలుసుకోవటం ఎలా? లక్షణాలు ఏంటి?



మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మనం తీసుకునే ఆహారం సమతుల్య ఆహారమై ఉండాలి. ముఖ్యంగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరానికి కావలసిన ప్రోటీన్ సరైన మొత్తంలో ఉండాలి. ప్రోటీన్ లోపం ఉంటే మనం అనేక అనారోగ్య సమస్యలతో బాధపడవలసి వస్తుంది. మన శరీరంలో ప్రోటీన్, విటమిన్లు, మినరల్స్ తదితరాలు లేకపోవడం వల్ల మన శరీరం వ్యాధులకు గురవుతుంది. ప్రోటీన్ లోపంతో అనారోగ్యం సహజంగా మనం తీసుకునే ఆహారం మన శరీరానికి కావలసిన పోషకాలను ఇవ్వాలి. కానీ మనం తీసుకునే అనారోగ్యకరమైన ఆహారాలు శరీరానికి కావలసిన పోషకాలను ఇవ్వకపోగా ప్రోటీన్ లోపానికి కూడా కారణంగా మారుతాయి. ప్రస్తుత సమాజంలో చాలామంది ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారు. ప్రోటీన్ లోపంతో బాధపడేవారు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ప్రోటీన్ లోపంతో బాధపడే వారిలో కనిపించే లక్షణాలు ఏమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. . ప్రోటీన్ లోపం ఉంటె కనిపించే అనారోగ్య లక్షణాలు ప్రోటీన్ లోపంతో బాధపడే వారికి రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. తరచూ ఇన్ఫెక్షన్స్ భారిన పడతారు. కొంతమంది చర్మ సమస్యలతో పాటు జుట్టు రాలే సమస్యలు కూడా ఎదుర్కొంటారు. కొన్నిసార్లు శరీరంలో ప్రోటీన్ లోపం ఉన్నప్పటికీ పెద్దగా లక్షణాలు కనిపించవు. ప్రోటీన్ లోపం ఉన్నవారికి రోగనిరోధక శక్తి తగ్గడం మాత్రమే కాదు అకస్మాత్తుగా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఏదైనా పని చేసిన వెంటనే అలసిపోతారు. ప్రోటీన్ లోపంతో కండరాల బలహీనత కడుపుబ్బరం, శరీరం శక్తిని కోల్పోవడం వంటి లక్షణాలు ప్రోటీన్ లోపంతోనే వస్తాయి. ఇక రోగనిరోధక శక్తి తగ్గిన వారికి ఏవైనా అనారోగ్యం కలిగితే త్వరగా కోలుకోరు. ప్రోటీన్ లోపం వల్ల చాలామందిలో కండరాల బలహీనత వస్తుంది. కండరాల బలహీనతతో ఏ పని చేయలేరు. కండరాలు బలహీనంగా మారితే శరీర ఆకృతిని కూడా కోల్పోతారు. కాబట్టి ప్రోటీన్ లోపం లేకుండా చూసుకోవాలి. ప్రోటీన్ లోపిస్తే ఈ సమస్యలు కూడా శరీరంలో ప్రోటీన్లు లోపిస్తే జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. కొందరికి ఎక్కువగా తెల్ల జుట్టు వస్తుంది. జుట్టు నిర్జీవంగా మారి బాధ కలిగిస్తుంది. ఇక ఈ సమస్యతో బాధపడేవారు మంచి ప్రోటీన్ రిచ్ ఫుడ్ తీసుకోవాలి. ఇక మానసికంగా కూడా ప్రోటీన్ లోపంతో ఇబ్బందులు వస్తాయి. ప్రోటీన్ లోపం ఉన్న వారిలో కొందరు బరువు తగ్గిపోతారు. బరువు తగ్గుతున్నప్పుడు ప్రోటీన్ టెస్ట్ చేయించుకోవాలి. కొంతమందికి గోర్ల సమస్యలు వస్తాయి. ఇటువంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యుల్ని సంప్రదించి ప్రోటీన్ లోపం నివారించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలి.

# వంటింట్లో తిష్ట వేసిన డేంజర్ పదార్థం.. ఏటా 19 లక్షమంది మృతి!

ఉప్పులేని ఆహారం రుచించదు. ఇది లేనిదే.. చాలా మంది తినడానికి ఇష్టపడరు. ఆరోగ్యకమైన ఆహారాల పేరుతో మన వంటగదిలో లభించే వాటిల్లో ఉప్పు ఒకటి. వంటింట్లో నిత్యం వాడే ఈ పదార్థం మీ ఆరోగ్యాన్ని ఎంతలా హాని చేస్తుందో ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ ) వెల్లడించింది. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 19 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపింది. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక ఆరోగ్య నిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ, చాలా మంది సిఫార్సు చేసిన దానికంటే రెట్టింపు సోడియంను తీసుకుంటున్నారు. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వస్తాయి. ఇవి అకాల మరణానికి ప్రధాన కారణాలు. దీనికి ప్రతిస్పందనగా, ప్రజలు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని డబ్ల్యూహెచ్ఓ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అధిక ఉప్పు ఎందుకు ప్రమాదకరం? నరాల పనితీరుకు, శరీరంలో ద్రవాల సమతుల్యతకు ఉప్పు చాలా అవసరం. అయితే, అధికంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు దారితీస్తుంది. ఆరోగ్య నిపుణుల సిఫార్సు చేసిన దాని ప్రకారం రోజువారీగా 2 గ్రాముల కంటే ఎక్కువ తీసుకోకూడదు. కానీ చాలా మంది రోజుకు 4.3 గ్రాముల కంటే ఎక్కువ తీసుకుంటున్నారు. 2013లో, డబ్ల్యూహెచ్ఓ సభ్య దేశాలు 2025 నాటికి జనాభాలో ఉప్పు వినియోగాన్ని 30% తగ్గించాలని ప్రతిజ్ఞ చేశాయి. అయితే ఆస్ట్రేలియాతో సహా చాలా దేశాలు ఈ లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. ఇప్పుడు ఈ లక్ష్యాన్ని 2030కి మార్చారు. పతి ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటు. ఆస్ట్రేలియాలో, గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి పౌరులు ఉప్పు తీసుకోవడం తగ్గించాలని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు కోరుతున్నాయి. ఆస్ట్రేలియాలోని ప్రతి ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. దీనివల్ల గుండె జబ్బులు, స్ట్రోక్, కిడ్నీ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఔఎఊ నివేదిక ప్రకారం, ఆస్ట్రేలియాలో ఆహారం ద్వారా తీసుకునే సోడియంలో దాదాపు 80% ప్రాసెస్ చేసిన ఆహారాల ద్వారానే వస్తుంది. కాబట్టి ఆహార పరిశ్రమలో సోడియం తగ్గింపు అనేది ఒక ముఖ్యమైన వ్యూహంగా మారింది. ఖనీలివతీవట ఃఎ ంజీనివ జీ ఖనీశ్రీశ్రీ ఉప్పుకు ప్రత్యామ్నాయం ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని సిఫార్సు చేసింది. ఇది కొంత సోడియం క్లోరైడ్‌ను పొటాషియం క్లోరైడ్‌తో భర్తీ చేస్తారు. ఈ మార్పు రక్తపోటును తగ్గించడానికి, గుండె జబ్బులు, స్ట్రోక్, అకాల మరణాలను తగ్గించడానికి సహాయపడుతుంది.



పొటాషియం గుండె, కండరాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రోజుకు 3.5 గ్రాముల పొటాషియం తీసుకోవాలని డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేస్తుంది. ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి: అమెరికా, భారతదేశం వంటి దేశాలలో, ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి, ప్యాక్ చేసిన స్నాక్స్ అధిక సోడియం తీసుకోవడానికి దోహదం చేస్తాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంక్షోభంగా మారింది. కనుక ఆహార తయారీదారులు కూడా పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేస్తుంది. పొటాషియ కలిగిన ఉప్పు సాధారణ ఉప్పులాగే రుచిని, పనితీరును అందిస్తుంది. కానీ దీనిలో సోడియం తక్కువగా ఉంటుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## గ్రూప్ 1లో టాపర్స్.. గ్రూప్ 2లో రెండో ర్యాంకర్లు.. సెమీస్ గడప తొక్కేది ఎవరు..!

పొట్టి ప్రపంచకప్‌లో లీగ్ దశను అజేయంగా ముగించిన నాలుగు జట్లు నాకౌట్ పోరుకు సిద్ధమవుతున్నాయి. టేబుల్ టాపర్స్‌గా గ్రూప్ 1లో చోటు దక్కించుకున్న భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వేల మధ్య సూపర్ 8 రసవత్తరంగా ఉండనుంది. రెండో ర్యాంక్‌తో గ్రూప్ 2లో నిలిచిన శ్రీలంక, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ సైతం తగ్గపోరుకు సై అంటున్నాయి. అయితే అందరి కళ్లన్ని గ్రూప్ 1 మీదే. ఎందుకంటే.. కలల కప్ వేటలో దక్షిణాఫ్రికా, జింబాబ్వే.. మూడో కప్‌ను ముద్దాడాలని టీమిండియా, విండీస్ పట్టుదలతో ఉన్నాయి. ఈ చతుష్టయంలో సెమీస్ గడప తొక్కే రెండు జట్లు ఏవి? అనేది ఆసక్తి రేపుతోంది.లీగ్ దశలో దూకుడు కనబరిచిన ఎనిమిది జట్లు సూపర్ 8 దాటేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. గ్రూప్ 1లో అన్ని టేబుల్ టాపర్స్.. గ్రూప్ 2లో సెకండ్ ర్యాంకర్స్ ఉండడంతో.. సెమీస్ చేరే జట్లేవో అంచనా వేస్తున్నారు మాజీలు, కామెంటేటర్లు. భారత జట్టుతో మొదలెడితే.. డిఫెండింగ్ ఛాంపియన్ జోరు చూపిస్తూ సూపర్ 8లో అడుగుపెట్టింది. ఓపెనర్ అభిషేక్ శర్మ మూడు డకౌట్లతో నిరాశపరిచినా.. ఇషాన్



కిషన్ (నమీబియాపై 61, పాకిస్థాన్‌పై 77) మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు.మిడిల్ ఓవర్లలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(యూఎస్‌ఏపై 84 పరుగులు), శివం దూబే(నమీబియా, నెదర్లాండ్స్‌పై 66 పరుగులు), హార్దిక్ పాండ్యా(నమీబియాపై 52)లు బ్యాటింగ్ భారం మోస్తున్నారు. బౌలింగ్ యూనిట్‌లో బుమ్రా.. వరుణ్ చక్రవర్తి (9 వికెట్లు) మాత్రమే వికెట్లతో చెలరేగుతున్నారు. సూపర్ 8 దాటాలంటే.. ఒకరిద్దరు రాణిస్తే సరిపోదు.. సమిష్టిగా ప్రత్యర్థిని దెబ్బకొట్టాల్సి ఉంటుంది.చోకర్స్ ముద్ర నుంచి బయటపడి డబ్ల్యూటీసీ టైటిల్ కొల్లగొట్టిన దక్షిణాఫ్రికా కూడా టైటిల్‌పై గురి పెట్టింది. గత సీజన్‌లో టీమిండియా చేతిలో 7 పరుగుల తేడాతో ఓడి.. చేజార్చుకున్న ట్రోఫీని ఒడిసిపట్టేందుకు సఫారీ సైన్యం రెడీగా ఉంది. అందుకు తగ్గట్టే గ్రూప్ డీలోని మర్క్‌రమ్ సేన లీగ్ దశను 4-0తో ముగించింది.సారథిగానే కాదు ఓపెనర్‌గా అదరగొడుతున్న మర్క్‌రమ్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. రికెల్టన్, డికాక్, డెవాల్డ్ బ్రెవిస్.. స్టబ్స్, మిల్లర్‌తో ప్రొటీస్ జట్టు బ్యాటింగ్ యూనిట్ దుర్భేద్యంగా ఉంది. మార్కో యాన్సెన్ బంతితో నిప్పులు చెరుగుతున్నాడు. ఎంగిడి, కేశవ్ మహరాజ్‌లు జట్టు విజయాల్లో కీలకమవుతున్నారు. సూపర్ 8లోనూ చెలరేగేందుకు సిద్ధంగా ఉన్న సఫారీలు తొలిసారి పొట్టి కప్‌ను పట్టేయాలనే కసితో ఉన్నారు.చిన్న జట్టుగా వరల్డ్‌కప్‌లోకి ఎంట్రీ ఇచ్చిన జింబాబ్వే సంచలన విజయాలతో గ్రూప్ బీ నుంచి నాకౌట్ చేరింది. తొలి పోరులో ఒమన్‌పై విజయంతో ఖాతా తెరిచిన ఆఫ్రికా జట్టు.. రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను వణికించింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(64 నాటౌట్) అర్ధ శతకంతో మెరవగా.. పేసర్ బ్లెస్సింగ్ ముజరబని(4-17), ఎవాన్స్(3-23)ల జోరుతో ఆసీస్‌పై 23 పరుగులతో గెలిచి చరిత్ర సృష్టించింది సికిందర్ రజా బృందం.ఐర్లాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం కావడంతో సూపర్ 8కు దూసుకెళ్లిన జింబాబ్వే.. చివరి లీగ్ మ్యాచ్‌లో తడాఖా చూపింది. బ్లెస్సింగ్ ముజరబని(2-38), ఎవాన్స్(2-35) రాణించగా 179 పరుగుల ఛేదనలో శ్రీలంక స్పిన్ ఉచ్చును ఛేదించింది. బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా 26 బంతుల్లోనే 45 రన్స్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పారు.సన్నాహక సిరీస్‌లో నేపాల్ చేతిలో సిరీస్ ఓటమి నుంచి తేరుకున్న వెస్టిండీస్ మెగా టోర్నీలో పంజా విసురుతోంది. గ్రూప్ సీ తొలి పోరులో స్కాంట్లాండ్‌పై 35 పరుగులతో, ఇంగ్లండ్‌ను 30 రన్స్ తేడాతో ఓడించిన విండీస్.. నేపాల్‌పై 9 వికెట్ల విజయంతో నాకౌట్ బెర్తు సాధించింది. ఈసారి ఐపీఎల్ స్టార్లు హెట్‌మైర్, రూథర్‌ఫోర్డులు దంచేస్తుండగా.. కెప్టెన్ షాయ్ హోప్ సైతం కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు.

## వచ్చాడు.. గెలిపించాడు.. కన్నీటితో వీడ్కోలు పలికాడు!


ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌ను ప్రపంచ వేదికపై ఓ శక్తివంతమైన జట్టుగా నిలబెట్టిన కోచ్ జోనాథన్ ట్రోట్ తన పదవీకాలాన్ని ముగించారు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఆఫ్ఘనిస్తాన్ ప్రయాణం గ్రూప్ దశలోనే ముగిసినప్పటికీ.. కెనడాపై గెలుపుతో గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రోట్ తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు.తను కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కథను జోనాథన్ ట్రోట్ గుర్తుచేసుకున్నారు. "నిజానికి ఈ పదవి నాకంటే ముందు నా సహచరుడు గ్రాహం థోర్ప్‌కు దక్కాల్సింది. కానీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ బాధ్యత తీసుకోలేకపోయారు. అలా అదృష్టవశాత్తూ 2022లో ఈ అవకాశం నా తలుపు తట్టింది. దాన్ని నేను పూర్తి ఉత్సాహంతో స్వీకరించాను. ఈ నాలుగేళ్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేనిది" అని జోనాథన్ ట్రోట్ పేర్కొన్నారు.మైదానంలో విజయాల కంటే, ఆటగాళ్ల వ్యక్తిగత



జీవితాల్లో వచ్చిన మార్పులే తనకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చాయని ట్రోట్ అన్నారు. "ఈ క్రికెట్ ద్వారా ఆటగాళ్లు తమ కుటుంబాల తలరాతలను మార్చుకోవడాన్ని దగ్గర నుంచి చూశాను. వారి జీవితాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల్లో నేను ఒక చిన్న భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. నేను ఈ ఆటను ఎంతలా ప్రేమిస్తున్నానో నా ఆటగాళ్లకు అర్థమైందని భావిస్తున్నాను." అని భావోద్వేగానికి గురయ్యారు.ప్రస్తుత ప్రపంచకప్ ప్రదర్శనపై స్పందిస్తూ.. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రస్తావించారు. "దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మేము దురదృష్టవశాత్తూ ఓడిపోయాం. ఒకవేళ ఆ మ్యాచ్ గెలిచి ఉంటే సూపర్-8 సమీకరణాలు మరోలా ఉండేవి. ఏదేమైనా భవిష్యత్తులో ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు.జోనాథన్ ట్రోట్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ స్వర్ణ యుగాన్ని చూసింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సంచలనం సృష్టించింది. 2024 టీ20 ప్రపంచకప్‌లోఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించి తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి జట్లను ఓడించి ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.వచ్చినప్పుడు ఒక విదేశీయుడిగా వచ్చిన జోనాథన్ ట్రోట్, వెళ్లేటప్పుడు ప్రతి ఆఫ్ఘన్ క్రికెట్ అభిమాని గుండెల్లో ఒక హీరోగా నిలిచిపోయారు. కెనడాతో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇబ్రహీం జద్రాన్ తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ట్రోట్‌కు అంకితం ఇవ్వడం, ఆయన పట్ల ఆటగాళ్లకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

## రాసి పెట్టుకోండి.. భారత్ సెమీస్ చేరదు: పగటి కలలు కంటున్న పాక్ క్రికెటర్!

టీ20 వరల్డ్ కప్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ దశ ముగిసి సూపర్-8 సమరానికి తెరలేస్తున్న వేళ మైదానంలో ఆట కంటే ముందే మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ టీమిండియాపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో కార్చిచ్చు రేపుతున్నాయి. టీమిండియా సెమీఫైనల్‌కు చేరే అవకాశమే లేదంటూ ఆయన చేసిన జోస్యంపై క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.లీగ్ దశలో టీమిండియా అజేయంగా నిలిచినప్పటికీ..



మహ్మద్ ఆమిర్ మాత్రం భారత బ్యాటింగ్ వైఫల్యాలనే ప్రధానంగా ప్రస్తావించారు. పాకిస్థాన్‌తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మినహా, మిగిలిన లీగ్ మ్యాచ్‌ల్లో భారత టాపార్డర్ తడబడిందని ఆయన విమర్శించారు. అమెరికా, నమీబియా వంటి జట్లతో ఆడినప్పుడు కూడా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని.. ఇలాంటి ప్రదర్శనతో బలమైన జట్లు ఉండే సూపర్-8లో నెగ్గుకురావడం అసాధ్యమని ఆమిర్ అభిప్రాయపడ్డారు. "భారత్ సెమీస్ చేరదు.. ఇది రాసి పెట్టుకోండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కసుతో కూడినవిగా కనిపిస్తున్నాయి.మహ్మద్ ఆమిర్ తన విశ్లేషణలో టీమిండియాను పక్కన పెట్టి, ఇతర జట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ఫామ్ ప్రకారం దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ జట్టునైనా ఓడించే సత్తా ఈ రెండు జట్లకు ఉందని, గ్రూప్-1 నుంచి ఇవే సెమీస్‌కు వెళ్తాయని జోస్యం చెప్పారు. 2024 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ కంటే, ఈ జట్లే నిలకడగా ఉన్నాయని అమీర్ వాదించడం గమనార్హం.భారత్ తన సూపర్-8 ప్రయాణంలో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాల్సి ఉంది. మరోవైపు పాకిస్థాన్ తన గ్రూపులో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి జట్లతో తలపడనుంది. లీగ్ దశలో పాక్‌పై ఘనవిజయం సాధించిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా, మహ్మద్ ఆమిర్ కామెంట్స్‌ను పక్కన పెట్టి మైదానంలో సమాధానం చెప్పాలని కసిగా ఉంది.మహ్మద్ ఆమిర్ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. "ముందు మీ జట్టు సంగతి చూసుకోండి" అంటూ ఎద్దేవా చేస్తున్నారు. 2024 వరల్డ్ కప్ గెలిచినప్పటి నుంచి టీమిండియా వరుస విజయాలతో దూసుకుపోతోందని, పాక్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కేవలం అసూయతోనే ఇలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు.

## వైభవ్ సూర్యవంశీ భారీ షాట్.. పగిలిన వాటర్ పైప్..



నాగపూర్: వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఆ కుర్రాడు ఇంకా సీనియర్ మెన్స్ క్రికెట్‌లోకి అడుగుపెట్టలేదు. కానీ అతను కొడుతున్న షాట్స్ మాత్రం దుమ్మురేపుతున్నాయి. చాలా పవర్‌తో అతను స్ట్రోక్స్ రిలీజ్ చేస్తున్నాడు. తాజాగా ముగిసిన అండర్19 వరల్డ్‌కప్‌లో తన గేమ్‌తో బెంబేలెత్తించాడు. ఫైనల్లో ఏకంగా ఇంగ్లండ్‌పై 175 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం ఆ యువ సెన్సేషన్ రాబోయే ఐపీఎల్ కోసం ప్రిపేరవుతున్నాడు. నాగపూర్‌లోని రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ప్రాక్టీస్ చేస్తున్నాడు.గురువారం ప్రాక్టీస్ సెషన్‌లో ఓ ఘటన చోటుచేసుకున్నది. బ్యాటింగ్ చేస్తున్న వైభవ్.. ఎప్పటి తరహాలోనే భారీ షాట్ ఆడాడు. స్క్వేర్ లెగ్ దిశగా పవర్‌ఫుల్ పుల్ షాట్ బాదాడు. వైభవ కండ బలానికి ఆ బంతి చాలా దూరం ప్రయాణించింది. ఓ బిల్డింగ్ మీదున్న నీళ్ల పైప్‌ను ఆ బంతి తాకడంతో ఆ పైప్ పగిలిపోయింది. ఆ పైప్ నుంచి నీరు కారుతున్న దృశ్యానికి చెందిన వీడియోను రాజస్థాన్ రాయల్స్ రిలీజ్ చేసింది. తమ ఎక్స్ అకౌంట్‌లో ఆ టీమ్ పోస్టు చేసింది. సూర్యవంశీ చేష్టలివన్నీ అంటూ ఓ కామెంట్ ట్యాగ్ చేసింది.

## భారత జట్టులో వారిద్దరితో జాగ్రత్తగా ఉండాలి: షాన్ పొలాక్




టి-20 ప్రపంచకప్‌లో అజేయంగా గ్రూప్ దశను ముగించుకున్న భారత్.. సూపర్-8లో తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. రెండు బలమైన జట్ల మధ్య జరిగే మ్యాచ్ ఇది కావడంతో దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ షాన్ పొలాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు జట్లలో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని అన్న ఆయన.. భారత జట్టులో మాత్రం ఇద్దరిని గేమ్ ఛేంజర్స్‌గా అభివర్ణించారు. "భారత్, దక్షిణాఫ్రికా జట్లలో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. క్వింటన్ డికాక్, అభిషేక్ శర్మతో పోటీ పడగలడు. అలాగే మార్క్‌రమ్ అయితే ఎవరితోనైనా పోటీ పడగలడు. అయితే ఇరు జట్ల మధ్య లైనప్‌ను పరిశీలిస్తే.. ఉన్న తేడా జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తిలే" అని పొలాక్ అన్నారు. ఆ ఇద్దరితో జాగ్రత్తగా ఉండాలని సౌతాఫ్రికా జట్టును హెచ్చరించారు. మరిన్ని కనుగొనండి కార్ యాక్సెసరీలు క్రికెట్ గేర్ "పవర్‌ప్లేలో కొత్త బంతితో అద్భుతమైన బౌలింగ్ చేయగలిగే సత్తా బుమ్రాలో ఉంది. ఇన్నింగ్స్ మధ్యలోనూ అతడు బంతులు సంధించగలడు. ముఖ్యంగా డెత్ ఓవర్‌లలో అతడి బౌలింగ్ అసాధారణమైంది.. ఇక వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో బౌలింగ్ చక్కగా వేయగలడు. క్రీజ్‌లో ఏ చేతివాటం బ్యాటర్ ఉన్నా.. దానితో సంబంధం లేకుండా అతడు బౌలింగ్ చేయగలడు. ఈ ఇద్దరి వల్లే టీం ఇండియా బౌలింగ్ కాస్త మెరుగ్గా ఉంది" అని పొలాక్ అభిప్రాయపడ్డారు.

## అప్పట్లో పాక్‌ని చూస్తే భారత్‌కు భయమేసేది: పాక్ మాజీ క్రికెటర్

ఐసిసి టి-20 ప్రపంచక్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన 61 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. 2007 నుంచి టి-20 ప్రపంచకప్‌లో 9 సార్లు భారత్, పాకిస్థాన్‌లు తలపడగా.. 8 మ్యాచుల్లో భారత్ గెలిచింది. కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో పాక్ గెలిచింది. ఇప్పటివకూ భారత్.. పాక్‌పై ఆధిపత్యం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ అమిర్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం భారత జట్టు.. పాకిస్థాన్‌ని సీరియస్‌గా తీసుకోవడం లేదని అమిర్ అన్నాడు. ఒకప్పుడు పాకిస్థాన్ అంటే భారత్‌కు భయం ఉండేదని.. ఇప్పుడు లేదని పేర్కొన్నాడు. "90వ దశకంలోని భారత జట్టుకు, ప్రస్తుత జట్టుకు చాలా తేడా ఉంది. అప్పట్లో భారత జట్టుకు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఓడిపోతామనే భయం ఉండేదని.. ఇప్పుడు భారత్ జట్టు పాకిస్థాన్‌ను అస్సలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. పాక్ క్రికెటర్ల వికెట్లు తీసినా వాళ్లు సెలబ్రేట్ చేసుకోవడం లేదు. అలాగే పాక్‌పై విజయం సాధించిన భారత్ సంబరాలు చేసుకోవడం లేదు. చాలా సాధారణ విషయంగానే చూస్తున్నారు" అని మహమద్ అన్నాడు.






# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.



# కేరళ స్టోరీ–2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ

మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్

టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.




# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామ్‌చరణ్ మేనేజర్ కొడుకు



టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటు ంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.



# అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు




తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**